Eenadu (East Godavari)    Dt: 13/01/14

# దేశ గతిని మార్చిన మహనీయుడు వివేకానందుడు

## జయంత్యుత్సవ సభలో మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి



మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డికి సత్కారం

అనపర్తి, న్యూస్‌టుడే: వేల సంవత్సరాల నాగరికత కలిగిన భారతదేశ గతినిమార్చిన మేధావి స్వామీ వివేకానందుడు.. మానవ సేవ చేయాలనే తలంపుతో రామకృష్ణ మిషన్ ఏర్పాటు చేసి ప్రపంచ వ్యాప్తంగా సేవకు కొత్త అర్థాన్ని చెప్పిన మహనీయుడు స్వామీ వివేకానంద.. మతానికి, కులానికి అతీతంగా స్వామీజీ చేసిన బోధనలు స్ఫూర్తిగా తీసుకుని నవతరం ముందుకు సాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వామీ వివేకానంద 150వ జయంతి ఉత్సవం సందర్భంగా ఆదివారం అనపర్తిలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరామకృష్ణ సేవాసమితి మండలశాఖ అధ్యక్షుడు తేతలి సుందర రామారెడ్డి ఆధ్వర్యంలో కోళ్లరైతు కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, అక్నూ వీసీ డా. జార్జివిక్టర్, ఎమ్మెల్యే శేషారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### నరేంద్రుడికి నివాళులు

ముందుగా స్థానిక వివేకానంద సర్కిల్‌లో స్వామీజీ విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి, ఎన్వీఎస్ రెడ్డి, విక్టర్ తెదేపా ఇన్‌ఛార్జి రాము, జార్జి విక్టర్‌లు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ప్రాంతీయ కోళ్ల పరిశ్రమ సంఘం అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. రామకృష్ణ సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. ముందుగా సమితి ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులతో శోభాయాత్ర నిర్వహించారు. అదేవిధంగా అనపర్తి పంచాయతీ కార్మికులకు ఎన్వీఎస్ రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందించి, భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు. అతిథులకు సమితి అధ్యక్షుడు సుందర రామారెడ్డి, కార్యదర్శి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, ప్రసాద్ చేతుల మీదుగా సత్కారం జరిగింది. జీబీఆర్ కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి(కొండబాబు), సర్పంచి గొలుగూరి బాపిరాజు, నల్లమిల్లి సత్యన్నారాయణరెడ్డి, డాక్టర్ తాడి రామగుర్రెడ్డి, ఎమ్.రవిషణ్ముఖరెడ్డి, బులితమ్ము, మల్లిడి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### పాఠ్యాంశాలుగా చేర్చాలి



స్వామీజీ వివేకానంద రచనలు, బోధనలు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చాలి. తద్వారా యువతకు స్వామీజీ రచనలు స్ఫూర్తిగా నిలుస్తాయి. వివేకానంద సాహిత్య పఠనం ద్వారా నా జీవితంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి.

**-నల్లమిల్లి శేషారెడ్డి, ఎమ్మెల్యే**

### అపజయాన్ని ఎదుర్కొన్నా...



మెట్రో ప్రాజెక్టు ప్రారంభంలో నాకు అపజయం ఎదురైంది. అయితే లక్ష్యసాధనలో ఓటమి ఎదురైనా ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలన్న స్వామీజీ బోధనల స్ఫూర్తితో ప్రాజెక్టు విషయంలో విజయం సాధించగలిగాను. యువత చైతన్యవంతం అయితేనే దేశం పురోభివృద్ధి సాధిస్తుంది.

**-ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో ఎండీ**

### ఆయన 'గాడ్'



ఆధ్యాత్మికంగా నారాయణో హరిః అనే మాటలు వివేకానంద సందేశాల్లో కనిపిస్తాయి. సమాజానికి గుడి కంటే ముఖ్యంగా బడి అవసరం చాలా ఉంది. విద్యాభివృద్ధి చెందితేనే దేశం అన్ని రంగాల్లో పురోగతి చెందుతుంది. మనిషిలో భగవంతుడిని చూసిన వ్యక్తి వివేకానంద. ఆదర్శభావాలు, విశాల దృక్పథం అందరికీ కావాలి.

**-అక్నూ వీసీ జార్జి విక్టర్**